ఒకటో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలలలో ఒకటో తరగతి ప్రవేశాల కోసం అదనపు నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 12 నుండి 20 వరకు అవకాశం కల్పించారని చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలలలో ఒకటో తరగతి ప్రవేశాల కోసం 25 శాతం సీట్లు పేద, బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ సీట్లు, అభ్యర్థుల నివాసం నుంచి ఐదు కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలలలో మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆయా పాఠశాలలలో తోబుట్టువులు, ఇప్పటికే చదువుతున్న విద్యార్థులకి ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఇది గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌కు కొనసాగింపు అని తెలిపారు.

అంగన్‌వాడీలకు 'యాప్' కష్టాలు

- ఆన్‌లైన్ వర్కులపై అధికారుల ఒత్తిళ్లు
- పని చేయని ఫోన్లతో ఎలా అంటున్న వర్కర్లు
- ఐసిడిఎస్‌లకు ఫోన్ల అప్పగింత

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

అరకొర వేతనాలతో ఎక్కువ పని చేస్తున్న అంగన్‌వాడీలను యాప్‌ల కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రతి పనీ, అన్ని వివరాలూ ప్రభుత్వం యాప్‌లలో నమోదు తప్పనిసరి చేయడంతో అదనపు పని భారంతో సతమతం అవుతున్నారు. యాప్ పనిభారాన్ని పెంచిన సర్కారు అందుకు తగిన సౌకర్యాలను మాత్రం కల్పించడం లేదు. నాసిరకం సెల్ ఫోన్లు ఇచ్చి వాటితో పని చేయించాలని చూస్తోంది. ఇచ్చినవి 2జి మొబైల్స్ కావడంతో తరచూ సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు అంగన్‌వాడీలకు ఇచ్చిన దాదాపు అన్ని ఫోన్లూ మరమ్మతులకు గురై మూలకు చేరాయి.

కాకినాడ జిల్లాలోని 10 ప్రాజెక్టుల పరిధిలో 1,986 మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. అన్ని కేంద్రాల్లోనూ 1.38 లక్షల మంది పిల్లలు, 11,518 మంది బాలింతలు, 13,134 మంది గర్భవతులు ఉన్నారు. సుమారు 3,500 మంది టీచర్లు, వర్కర్లు పని చేస్తున్నారు. కీలకమైన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్షేత్రస్థాయిలో విశేష సేవలందిస్తున్నారు.

పెద్దాపురంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు (ఫైల్ ఫోటో)

యాప్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు

అంగన్‌వాడీలతోపాటు లబ్ధిదారులు కూడా యాప్‌ల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోషణ్ ట్రాకర్ యాప్‌లో గర్భిణి, బాలింత, టిహెచ్ పిల్లల వివరాలు నమోదుతోపాటు వారికి ఎస్ఆర్ఎస్, ఇకెవైసి, ఆధార్ ఫేస్ మ్యాచింగ్ చేయాలి. కొంత మంది లబ్ధిదారులు ఎప్పుడో చిన్న వయసులో ఉన్న ఫొటోతో ఆధార్ కార్డులతో ఇప్పుడు పోషణ ట్రాకర్ యాప్‌లో చేసుకునేందుకు అవకాశం లేదు. దీంతో ఆధార్ అప్డేట్ చేయాల్సి ఉంది. నాలుగేళ్ళ క్రితం ఇచ్చిన ఫోన్లు పని చేయకపోవడంతో సొంత ఫోన్లలో సిమ్‌లను వేసుకుని పని చేయాల్సి వస్తోంది. ప్రతి నెలా కేంద్రాలకు పాలు సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన మిల్క్ యాప్, రాష్ట్ర ప్రభుత్వం మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కోసం ఉన్న యాప్‌లో ఫొటోలు అప్లోడ్ చేయలేకపోతున్నారు. ఇప్పటి వరకూ ఎఎన్ఎంలు చేసే మాతృవందన పథకానికి సంబంధించిన యాప్‌ను కూడా త్వరలో అంగన్‌వాడీలకే అప్పగించనున్నారు. ఇప్పటికే ఉన్న యాప్‌లతో అవస్థలు పడుతుంటే మరో యాప్‌ను అప్పగించడంతో మరింత భారం కానుందని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారం క్రితం అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోనూ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నా చేసి పనిచేయని ఫోన్లను అధికారులకు అందజేశారు. కొన్నిచోట్ల అధికారులు ఫోన్లను తీసుకునేందుకు నిరాకరించారు. అయినాసరే అంగన్‌వాడీలు పనికిరాని ఫోన్‌లను ఆయా కార్యాలయాల వద్ద వదిలేసి వచ్చారు. అప్పటినుంచి ఆఫ్‌లైన్ విధానంలోనే పనులు చేసుకుంటున్నారు.

అధికారుల నుంచి ఒత్తిళ్లు

ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌లలో పని చేయాల్సిందే అంటూ అంగన్‌వాడీలపై అధికారులు తీవ్ర ఒత్తిళ్ళను తీసుకొస్తున్నారు. నాలుగేళ్ల క్రితం నాసిరకం ఫోన్లు ఇస్తే వాటితో పని చేసేది ఎలా అంటూ వారు ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తి ఫోన్లన్నీ మరమత్తులకు గురైతే ఎలా వాటిలో వివరాలను నమోదు చేస్తామంటూ ఆవేదన చెందుతున్నారు. అయినా సరే అధికారులు అంగన్వాడీలపై వారం రోజుల నుంచి ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు. ఆన్‌లైన్ పనులు చేయకపోతే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరిస్తున్నారు.

నాసిరకం ఫోన్లతో ఎలా పని చేసేది

ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు నాసిరకం కావడంతో తరచూ సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. ఇంటర్నెట్ సౌకర్యం లేని ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఫేస్ యాప్‌లో నమోదు చేసేందుకు లబ్ధిదారులు ఒటిపి చెప్పాల్సి ఉంటుంది. వివిధ సాంకేతిక సమస్యల వల్ల ఒటిపిలు సమయానికి రాకపోవడంతో వారికి పౌష్టికాహారం అందించలేని పరిస్థితి ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించకుండా మాపై అధికారులు ఒత్తిడి తీసుకురావడం సరికాదు.

-ఎస్.విజయ, అంగన్‌వాడీ వర్కర్, కాకినాడ.

యాప్‌లతో అష్టకష్టాలు పడుతున్నాం

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలంటే ప్రభుత్వం ఫేస్ యాప్‌ను తప్పనిసరి చేసింది. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తప్పనిసరిగా వాళ్ళ ఫోటోలను తీసి యాప్‌లో పొందుపరచాలి. 6 నెలల నుంచి మూడేళ్ల పిల్లలకు సైతం ప్రతినెలా ఫేస్ యాప్ ద్వారా అందించాలని అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. వాటితో పాటు ఇతర యాప్‌లతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం.

-జి.వరలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్, కాకినాడ.

వేతనాల కోసం పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఇంద్రపాలెం పంచాయతీ కార్మికులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బి.మారేష్ మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలకు సేవ చేస్తున్న తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా పస్తులు పెట్టడం న్యాయం కాదన్నారు. వెంటనే జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రేడ్ -1 పంచాయతీ ఇంద్రపాలెంలో ఆదాయంలో మొదటి ప్రాధాన్యత జీతాలకు ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నా పంచాయతీ కార్యదర్శి నిబంధనలు పాటించక పోవడాన్ని ఆయన తప్పు పట్టారు. స్వాతంత్ర దినోత్సవం రోజుల్లో అయినా కార్మికులు పస్తులు లేకుండా ఆనందంగా జెండా పండుగా చేసుకొనేటట్లు చర్యలు తీసుకోవాలని అజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో పెంకే వీరభద్రం, మురమళ్ళ సత్యనారాయణ, పంపన శివరామకృష్ణ, డి.శ్రీనివాస్, ఎం.రాజు, రాజేష్, సందీప్, కన్నా, ముప్పిడి అన్నవరం, శ్రీను, శ్రీలీల పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

ఉద్యానవనాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నియోజకవర్గ పరిధిలోని అన్ని ఉద్యానవనాలనూ అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంటలో ఎంఎల్ఎ కార్యాలయంలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యానవనంలో చెరువుకు అవుట్‌లెట్ నిర్మించాలని, జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నానాజీ మాట్లాడుతూ బోట్ క్లబ్ ఉద్యానవనంలోని చెరువుకు ఇన్‌లెట్ ఉంది గాని అవుట్ లెట్ లేదన్నారు. అవుట్‌లెట్ నిర్మాణానికి కేంద్ర అమత్ పథకం ద్వారా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు పలువురి అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం, పెద్దాపురం

పట్టణంలోని స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఎ.చైత్ర వర్షిణి ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 34 అర్జీలు అందాయని ఇందులో రెవెన్యూ-14, మున్సిపాలిటీ-9, పిఆర్-5, ఇతరాలు-6 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అర్జీదారులు వారి అర్జీల నమోదు, వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1,100కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడా ఎపిడి వసంత మాధవి, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

పెద్దాపురం రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోరుతూ నాలుగు అర్జీలు అందాయని ఆర్‌డిఒ తెలిపారు. ఈ అర్జీలను ఆయా విభాగాల కార్యాలయాలకు పంపించి సమస్యలు వెంటనే పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరమండల్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కోరమాండల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ ఒకరికి సేవ చేయడంలో, సహకరించడంలో ఉన్న సంతృప్తి కంటే గొప్పది ఏదీ లేదన్నారు. ప్రతినెలా వ్యాధిగ్రస్తులకు తమ సంఘం తరపున నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని గౌరీ తెలిపారు. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష, సంఘం కార్యదర్శి మల్లీశ్వరి, మోహిని కుమారి, మాధవి, రత్నం, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

సాంఘిక సంక్షేమ సొసైటీలో ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలను వెంటనే చెల్లించాలని ఆ సంఘం జిల్లా ట్రెజరర్ కె.సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎపి గురుకుల సొసైటీలో రిటైరైన ఉద్యోగులకు అన్ని బకాయిలూ చెల్లిస్తున్నారని, సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో రిటైరైన ఉద్యోగులకు ఏడేళ్లుగా ఎందుకు చెల్లించలేక పోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

పేదలకు అన్నం వడ్డిస్తున్న ఎంఎల్ఎ నెహ్రూ

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. నేదూరి వీరబాబు, సతీష్ సాయంలం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పేదలకు ఆహారం వడ్డించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, పాంద్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, డేగల సత్తిబాబు, సాంబత్తుల చంద్రశేఖర్, రెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సాగుకు విద్యుత్ గండం

ఏలేరు నీటితో వీధులన్నీ జలమయం

ప్రజాశక్తి-పిఠాపురం

పంట పొలాలకు ఏలేరు ఎగువ కాలువ నుంచి ఖరీఫ్, రబీ సీజన్లలో నీటిని విడుదల చేస్తారు. ఒక ప్రక్క నీరు ప్రవహించే కాలువలపై వంతెన నిర్మాణం జరుగుతోంది. మరోపక్క ఆయా పంట కాలువల్లో పూడిక, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో కాలువలో నీటితో పట్టణంలోని రజక వీధి, చిట్టోడితోట తదితర వీధులన్నీ జలమయం అవుతున్నాయి. వీధుల్లోని వాడకం నీరు డ్రైనేజీల ద్వారా ఏలేరు కాలువలో కలుసోంది. దీంతో ఏలేరులో నీరు నిండుగా వచ్చిన సమయంలో డ్రైనేజీల్లో నీరు వెనక్కి వచ్చి వీధులు జలమయం అవుతున్నాయి. వర్షాలతో కాలువ ఉధతంగా ప్రవహించినా ఈ సమస్య తలెత్తుతోంది. దీనికితోడు వీధుల్లో మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం, శానిటేషన్ సక్రమంగా నిర్వహించకపోవడం, కాలువలో సిల్టు తీయకపోవడంతో వాడకం నీరు ముందుకు ప్రవహించడం లేదు. ఏలేరు కాలువ పక్కనే ఉండడంతో ఈ సమస్యతో ఆ ప్రాంత వాసులకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. కాలువ నుంచి పొలాలకు వెళ్లాల్సిన ఏలేరు నీరు ఇళ్ళ ముందు రోజుల కొద్దీ నిలిచిపోవడంతో క్రిమికీటకాలకు అవాసంగా మారడంతో తాము అనారోగ్యం పాలు కావాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లన్నీ జలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. నీరు కిందకి పోయే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న, కోనేటి రాజు డిమాండ్ చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్య మీద వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు.

నీటితో ఇబ్బందులు పడుతున్న పాదచారులు

ఆందోళనకు మద్దతు తెలుపుతున్న సిపిఎం బృందం

ఎంఎస్ఎంఇ లబ్ధిదారులకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఎస్ఎంఇ పథకం ద్వారా ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులు సబ్సిడీ విడుదల కోసం సోమవారం కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనకు సిపిఎం మద్దతు తెలిపింది. పార్టీ నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలకా వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ బృందం లబ్ధిదారులను కలిసి సంఘీభావం తెలిపారు. రూ.5 లక్షల ఉనంచి సుమారు రూ.50 లక్షల వరకు విలువ చేసే వివిధ రకాల ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు 2019 నుండి 2021 వరకు లబ్ధిదారులు 10 శాతం బ్యాంకుకి చెల్లించిన తరువాత బ్యాంకు రుణాలు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం డిఐసి ద్వారా 45 శాతం సబ్సిడీ బ్యాంకు రుణం పొందిన 6 నెలలకు సబ్సిడీ జమ చేయాల్సి ఉందన్నారు. 2021 నుండి సబ్సిడీ జమ కాకపోవడం వల్ల బ్యాంకు బకాయి వసూలు అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సబ్సిడీ జమచేయాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు.

అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

అన్నదాత సుఖీభవ పథకం విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా కూటమి ఆధ్వర్యంలో సోమవారం ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో సామర్లకోటలో ప్రారంభమైన ఈ ర్యాలీ పెద్దాపురం మహారాణి కళాశాల, మున్సిపల్ సెంటర్, దర్గా సెంటర్ మీదుగా కొత్తపేట గుర్రాల సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, నాయకులు విత్తనాల వెంకటరమణ, బొళ్ల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు.

సామర్లకోట ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నదాత సుఖీభవ విజయోత్సవ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సామర్లకోట రైతుభవన్ నుంచి రైల్వే స్టేషన్, మెహర్ కాంప్లెక్స్ మీదుగా పెద్దాపురం గుర్రాల సెంటర్ వరకూ సాగింది. రైతు సంఘం అధ్యక్షుడు కంటే జగదీష్ మోహన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి, టిడిపి యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్, సొసైటీ అధ్యక్షులు పైన్ని శ్రీనివాస్, బడుగు శ్రీకాంత్, విత్తనాల వెంకటరమణ, అందుగుల జార్జి చక్రవర్తి, గుమ్మళ్ల రామకృష్ణ, బలుసు వాసు, సరోజ వాసు, మంచెం సాయి, గోలి దొరబాబు పాల్గొన్నారు.

రైతు ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

రైల్వే సిబ్బందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో సామర్లకోట రైల్వే స్టేషన్లో సిబ్బందికి వైద్య పరీక్షలు, స్టేషన్ కార్యాలయ భవనాలు, సిబ్బంది నివాసముండే కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టేషన్ పరిధిలోని అన్ని శాఖల సిబ్బందికి అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కాకినాడ

కూటమి ప్రభుత్వం చేనేత మగ్గాలు, మరమగ్గాలకు ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి సడలింపుపై చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సిటీ ఎంఎల్ఎ కొండబాబుతో కలిసి సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం 100 అడుగుల చేనేత చీరపై థాంక్యూ సిఎం సార్ అనే నినాదంతో మెయిన్ రోడ్లో ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్ఎ కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేత వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ నిర్వహిస్తున్నామని చెప్పారు. పి.సత్యనారాయణ, బడిగంటి దేవి, జగ్గారపు మల్లికార్జున, పసగడుగుల శేషగిరిరావు, నక్కిన విజయలక్ష్మి, జి.వీర్రాజు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఆర్‌డిఒ శ్రీరమణి

ఎంఎల్ఎ కొండబాబుకు వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

ఆటో డ్రైవర్స్‌కు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-కాకినాడ

ఆటో డ్రైవర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు ఎంఎల్ఎ కొండబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, అసోసియేషన్ అధ్యక్షుడు నురుకుర్తి ప్రకాశరావు మాట్లాడుతూ ఆటోల్లో ఎక్కువగా మహిళలే ప్రయాణం చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్స్ జీవనానికి ప్రభుత్వం భద్రత కల్పించాలని కోరుతున్నామన్నారు. ఆటోకు ఇంధనం వేయించి నెలకు రూ.26,000 చెల్లిస్తే ప్రభుత్వ నిబంధనలకు లోబడి రోజుకు 8 గంటల పాటు మహిళలను తమ గమ్యస్థానాలకు చేర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆటో, ఇతర ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా కృష్ణ, కోయా రాజు, పెంకే చంద్రరావు, చెక్కల దుర్గా ప్రసాద్, అప్పారావు, నాగేశ్వరరావు, కోండ్ర శ్రీను, ముత్యాలు, బాషా, కంచి శ్రీను, రవిచంద్ర, ఇల్లంగి శ్రీను పాల్గొన్నారు.

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామా రావుపేటలోని ఎసిటి సైన్స్ సెంటర్‌లో సోమవారం స్థానిక నారాయణ టెక్నో స్కూల్ విద్యార్థులకు వివిధ సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వా హకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిజిక్స్, కెమిస్ట్రీకి సంబంధించిన పాఠ్యాంశాలకు సంబం ధించి వివిధ ప్రయోగాలు విద్యార్థులతో చేయించి అవగాహన కల్పించారు. పాఠ్యాంశాలపై ప్రయో గాత్మకంగా అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రయోగాల నిర్వహణలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో సోమవారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఆర్‌డిఒ శ్రీరమణి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో స్టాక్‌లో రూ.85 వేలు తేడాలు గుర్తించినట్టు తెలిపారు. పెద్దాపురం, జగ్గంపేట, కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలాల్లోని వివిధ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ దుకాణాలలో స్టాక్ నమోదు, వాస్తవ నిలవల మధ్య తేడా గుర్తించామన్నారు. పెద్దాపురం మండలంలోని తాళ్లూరు సూర్యనారాయణ ఫర్టిలైజర్స్, కిర్లంపూడి మండలంలోని రవిరాం ఫర్టిలైజర్స్, జగ్గంపేట మండలంలోని శ్రీబాలాజీ ఫర్టిలైజర్స్‌లో ఈ తేడాలు గుర్తించామన్నారు.

తొండంగి ఇన్‌ఛార్జి తహశీల్దారుగా కాంతారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

తొండంగి ఇన్‌ఛార్జి తహశీల్దారుగా పెద్దాపురం డిటి కాంతారావును డిప్యుటేషన్‌పై నియమించారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాంతారావు పెద్దాపురం డిటిగా రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. తొలుత కలెక్టరేట్‌లో ఏడాది పాటు, అంతకు ముందు కిర్లంపూడి డిటిగా మూడేళ్ల బాధ్యతలు నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

అధికారులు సీజ్ చేసిన లారీ

25 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, పౌర సంబంధాలు, రవాణా శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. జాతీయ రహదారి పాలచర్ల సమీపంలో చెరుకూరి క్రషర్ వద్ద బియ్యాన్ని తరలిస్తున్న లారీని సోమవారం పట్టుకున్నారు. నల్లజర్ల నుంచి కాకినాడ పోర్ట్‌కు తరలిస్తున్నట్టు గుర్తించారు. గత నెలలో 6ఎ కేసు నమోదు చేయగా బియ్యాన్ని గ్రామానికి తీసుకెళ్తున్నట్టు యజమాని చెప్పాడని అధికారులు తెలిపారు. దీనిని కాకినాడ కలెక్టర్ ధ్రువీకరించాల్సి ఉందన్నారు. రికార్డులు పరిశీలించిన అనంతరం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం లారీని సీజ్ చేశామని, డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. బియ్యం విలువ రూ.11.50 లక్షలు, లారీ విలువ రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ తహశీల్దార్ పవన్ కుమార్, సహాయ పౌరసరఫరాల అధికారి నాగాంజనేయులు, మండల పౌర సరఫరాల అధికారి గులుగూరి బాపిరాజు, ఆర్‌టిఒ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. మండలంలోని బుర్రిలంక గ్రామం వైపు నుంచి కడియం మీదుగా వేమగిరి వెళుతున్న టిప్పర్ కడియం దేవి సెంటర్ వద్ద రోడ్డుపై నడుస్తున్న మహిళను ఢీకొట్టింది. ప్రమాదంలో రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన గర్భిణీ చిక్కిరెడ్డి సరోజిని(28) తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులు ఆమెను కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది. సరోజినీ తన చెల్లెలు సత్యతో కలిసి బ్యాంకులో ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకుని తిరిగి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సత్యకు ఎటువంటి గాయాలు కాలేదు. ప్రమాదంపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3 టన్నుల సల్ఫేట్ ఎరువుల సీజ్

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఎడిఎ ఎన్.దైవ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు సందర్భంగా ఒక షాపులో లైసెన్స్ గడువు ముసినా అక్రమంగా నిల్వ ఉన్న మూడు టన్నుల అమ్మోనియం సల్ఫేట్ ఎరువుని సీజ్ చేసినట్లు దైవకుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్ కుమార్, ఎఇఒ ఎన్‌వివి.ప్రసాద్, టెక్నికల్ ఎఒ శ్రీనివాసరావు, విఆర్‌ఒలు లోవలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలు

చోరీ కేసులో నలుగురు అరెస్టు
2 లారీలు, సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-పిఠాపురం

రెండు లోడ్ లారీలను అపహరించిన కేసుల్లో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.56,49,926 సొత్తు, రెండు లారీలు స్వాధీనం చేసుకున్నట్లు పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 5న రూ.26,83,026 విలువైన ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ లోడ్ లారీని స్థానిక కుంతీ మాధవ స్వామి గుడి ముందు ఉంచి ఇంటికి వెళ్లి ఉదయం వచ్చి చూసుకోగా... లారీని అపహరించినట్టు కాకినాడ డైరీ ఫారం సెంటర్‌కు చెందిన దగ్గు అప్పారావు ఫిర్యాదు చేశారు. డ్రైవర్స్ కాలనీలో నూకల లోడ్‌తో ఉన్న లారీని అపహరించినట్టు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఎస్‌పి పర్యవేక్షణలో 5 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిందితులను గుర్తించారు. చేబ్రోలులో బెల్లంకొండ రవితేజ, నాగిరెడ్డి నాగ సతీష్, గంజి సురేష్, నందిపాటి సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి లారీలను, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్‌లు మణికుమార్, జాన్ బాషా, రామకృష్ణ, వెంకటేష్, క్రైం పోలీసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

ప్రజాశక్తి - రాజానగరం

జాతీయ రహదారి దివాన్ చెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందింది. గండేపల్లి మండలం కె.గోపాలపురానికి చెందిన జనపరెడ్డి సత్యనారాయణ భార్య రాఘవ (55)తో కలిసి బైకుపై రాజమహేంద్రవరం మార్కెట్‌కు సోమవారం బయలుదేరారు. వారు జాతీయ రహదారిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్దకు చేరుకునే సరికి వెనుక నుంచి మరో బైకు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రాఘవ తలకు బలమైన గాయమైంది. ఆమెను వెంటనే 108లో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

పొక్లెయినర్లు, లారీలు సీజ్

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలం పాతతుంగపాడు గ్రామంలో సర్వే నంబర్లు 733, 727లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న రెండు పొక్లెయినర్లు, రెండు లారీలను సీజ్ చేశామని గనులు, భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారులు అప్పగించామన్నారు. అక్రమ తవ్వకాలు జరగకుండా ఈ ప్రాంతాల్లో కొలతలు వేసి పటిష్టతా చర్యలు తీసుకున్నామన్నారు.

యానాం వార్తలు

ఆర్‌టిఒను కలిసిన టాక్సీ యూనియన్ సభ్యులు

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన ఆర్‌డిఒ అరుళ్‌జగన్‌ను యానాం టాక్సీ ఓనర్స్ కం డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ సులేమాన్, మాజీ ప్రెసిడెంట్ కుంచే సత్యనారాయణ మాట్లాడుతూ యానాంలో కొంతమంది సొంత వాహనాలు టాక్సీ రూపంలో తిప్పుతున్నారని, బయట నుంచి కొన్ని వాహనాలు యానాంలో పర్మిట్ లేకుండా తిరుగుతున్నాయని వాటిని అరికట్టాలని కోరారు. వాటిని అరికడితేనే తమ జీవనాధారం మెరుగు పడుతుందని ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, పెదబాబు, ఇళ్ల వాసు, సత్తిబాబు, రేవు విష్ణు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌ఎఒ మునిస్వామి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు రుణాలు, మహిళలకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.కృష్ణ సుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, పుదువై బ్యాంక్ మేనేజర్ సుజని కమల, ఎల్‌ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎస్‌విఎస్ ప్రసాద్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ జగదీష్, మిషన్ శక్తి కో ఆర్డినేటర్ రిప్కా రోస్లిన్ పాల్గొన్నారు.

పుదుచ్చేరిలో ఆందోళన చేస్తున్న యానాం దళిత నాయకులు

జిఒ 5ను ఉపసంహరించాలని ఆందోళన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి గెజిట్ విడుదల చేసిన జిఒ 5 లోని కొన్ని నిబంధనలు దళితుల సంక్షేమాలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, ఆ నిబంధనలను తక్షణమే తొలగించాలని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ఆందోళన చేపట్టారు. తొలుత ర్యాలీగా బయలుదేరి అసెంబ్లీ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒలో పలు నిబంధనలు పొందుపరచడం వల్ల దళిత సంక్షేమానికి, అభివృద్ధికి, ఉపాధికి తీవ్ర నష్టం వాటిల్లో విధంగా ఉందని దళితుల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే విధంగా ఈ నిబంధనలు ఉన్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ నిబంధనలు తొలగించే విధంగా చర్యలు తీసుకోకపోతే తీవ్ర స్థాయి ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఎన్ రంగసామి, గవర్నర్ కైలాస్ నాథన్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొనుగుమట్ల విష్ణుమూర్తి, గిడ్డి బలరామ్, కమిడి విజయ్ కుమార్, తిరుకోటి నాగేశ్వరరావు, లంక బంగారం, బొల్ల జోజి, యాళ్ల వెంకట కుమార్, సబ్బతి శ్రీనివాసరావు, ఎస్.లోకేష్, మెల్లం శ్రీనివాసరావు, పి.వెంకటరావు పాల్గొన్నారు.

గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మల్లాడి కృష్ణారావు

గవర్నర్‌ను కలిసిన మల్లాడి కృష్ణారావు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాసనాథన్‌ను సోమవారం కలిశారు. యానాంలో పెండింగ్ సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. యానాం, మాహే ప్రాంతాల్లో సంక్షేమ పథకాలను ప్రాతిపదికగా తీసుకుని మినిస్టీరియల్ సిబ్బంది, ఎల్‌డిసి, యుడిసి సూపరింటెండెంట్, జెఎఒలను తగిన నిష్పత్తిలో నియమించాలని కోరారు. యానాం విద్యాశాఖ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో ప్రభుత్వం ప్రకటన మేరకు దరఖాస్తు చేసిన పిఎస్‌టిలతో పాటు విల్లింగ్‌నెస్ ఇచ్చిన పాతవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. హౌసింగ్ స్కీమ్ ద్వారా ఉచిత గృహ నిర్మాణం నిమిత్తం ఇచ్చే నగదు మంజూరుకు వినతిపత్రాలు ఇచ్చినట్టు గుర్తు చేశారు.

ఆందోళన చేస్తున్న వధువు బంధువులు

కొద్ది గంటల్లో పెళ్లి : వరుడు పరార్

ప్రజాశక్తి-దేవరపల్లి

కొన్ని గంటల్లో వివాహం అనగా వరుడు పరారయ్యాడు. దీంతో న్యాయం చేయాలని వధువు కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన దేవరపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. యాదవోలు గ్రామానికి చెందిన పాల మూలస్వామి కుమారుడు పాలి వీరవెంకట సత్యనారాయణకు బీమోలు గ్రామానికి చెందిన యువతితో వివాహానికి నిశ్చయించారు. సోమవారం తెల్లవారుజాము 3 గంటలకు పెళ్లి ముహూర్తం సైతం పెట్టుకున్నారు. రెండు కుటుంబాలు పెళ్లికి సన్నద్ధమయ్యారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వివాహ వేదిక అయిన శివ ఫంక్షన్ హాల్ వద్దకు పెళ్లికుమార్తెతో కుటుంబ సభ్యులు బయలుదేరారు. ఈ సమయంలో వరుడు బంధువుల నుంచి వధువు కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. వరుడు లేడని, ఎక్కడికో వెళ్లిపోయాడని చెప్పారు. వధువు తరుపు బంధువులు అందరూ కలిసి యాదవోలు గ్రామం వెళ్లగా అక్కడ పెళ్ళికొడుకు, అతని కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. దేవరపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉన్నట్టు సమాచారం అందడంతో వారంతా అక్కడికి వెళ్లారు. అప్పటికే పాలి వీర వెంకట సత్యనారాయణతో తనకు వివాహమైందంటూ ఒక యువతి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టినట్టు గుర్తించారు. విషయం తెలుసుకున్న పెళ్లి కుమార్తె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తగిన న్యాయం చేయాలంటూ వారు దేవరపల్లి పోలీసులను ఆశ్రయించారు. నిత్య పెళ్లి కొడుకుపై చర్యలు తీసుకోవాలని బ్యానర్ పట్టుకుని ఆందోళన చేశారు. కేసు నమోదు చేశామని దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేస్తామని దేవరపల్లి సిఐ నాయక్ తెలిపారు.

కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 27 నుండి 29 వరకు హర్యానాలోని కురుక్షేత్రంలో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 10న తిరుపతిలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అండర్ 14 బాలురు విభాగంలో కుమితే పోటీలో తెప్పల యోగేష్, అండర్ 14 బాలికల విభాగం లో కుమితే పోటీలో సహస్ర, అండర్ 12 బాలుర విభాగంలో కుమితే పోటీలో పాసిల లోకేష్ విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్, దుంగల పూజిత సూర్యశ్రీ అభినందించారు.

ఇండోర్ స్టేడియం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇండోర్, ఔట్ డోర్ రెండు గ్రౌండ్లనూ అభివృద్ధి చేస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రాంతాన్ని ఆయన అధికారులు, సాన సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఇండోర్ స్టేడియం వెనుక ఉన్న ఖాళీ స్థలాన్ని క్రికెట్ గ్రౌండ్‌కు సరిపోతుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నవీన్ మీడియాతో మాట్లాడుతూ ఇండోర్ స్టేడియంలో మిగిలి పోయిన పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబును కోరామన్నారు. ఆయన ఫౌండేషన్ చైర్మన్‌ను పంపించారని ఇండోర్ స్టేడియంను ఫౌండేషన్ ద్వారా అభివద్ధి చేస్తామని చెప్పారన్నారు. ఆయన వెంట పంచాయితీ రాజ్ డిఇ ఉమాశంకర్, ఎఇ నారాయణ, టిడిపి నాయకులు దేవరపల్లి మూర్తి, జీను మణిబాబు, హరి, పాండ్రంకి రాంబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రాయి సాయి పాల్గొన్నారు.

పెన్షనర్స్, వాకర్స్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి - జగ్గంపేట

పెన్షనర్స్, వాకర్స్ ఆధ్వర్యంలో సోమవారం రిటైర్డు అసోసియేషన్ భవనం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో విశ్రాంతి ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. రాజమండ్రి అకిరా ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్ల కోసం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు చంద్రమౌళి వెంకట శాస్త్రి, సభ్యులు తమటం నాగేశ్వరరావు, డివిడి ప్రసాద్, మొగలి రామలింగేశ్వరరావు, ఇళ్ల బుద్దాజీ, వాకర్స్ హెల్త్ క్లబ్ జోనల్ చైర్మన్ వెత్సా నాగసత్య, క్లబ్ ఉపాధ్యక్షుడు ఉదయ భాస్కర్ చౌదరి, సీనియర్ వాకర్ రెడ్డి సుబ్బారాయుడు, బొండా వీర సత్య పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో అంతర్రాష్ట్ర ఖోఖో పోటీల ముగింపు

ప్రజాశక్తి-తుని

మూడు రోజులుగా శ్రీప్రకాష్ విద్యా సంస్థలో నిర్వహిస్తున్న సిబిఎస్‌ఇ క్లస్టర్-7 తెలుగు రాష్ట్రాల బాల బాలికల క్రీడల పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ఉత్సవంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడారు. అంతర్రాష్ట్ర ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో 180కి పైగా జట్లు, 2000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగాలు పొందవచ్చన్నారు. క్రీడల వల్ల శారీరక దఢత్వంతో పాటు, మానసిక ధైర్యం పొందడమే కాక గెలుపోటములను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం అలవర్చుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వైద్య సిబ్బంది వినతి

ప్రజాశక్తి - జగ్గంపేట

తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూకు వినతిపత్రం అందజేసి కోరారు. సోమవారం స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎను కలిసి సిబ్బంది సమస్యలను వివరించారు. సచివాలయంలో ఎఎన్‌ఎంలను వైద్య, ఆరోగ్య శాఖ విధులు కాక మిగతా శాఖల విధులకు వినియోగిస్తున్నారని, వాటి నుంచి తప్పించాలని కోరారు. రెండో ఎఎన్‌ఎంలకు చాలా కాలంగా జీతాలు పెంచలేదని, వారికి జీతాలు పెంచే విధంగా సహకరించాలని కోరారు. కె.శ్రీనివాస్, రాజా, ప్రకాష్, వై.శ్రీను, ఎస్‌కెవిడి.లక్ష్మి పాల్గొన్నారు.

అమరులకు మాలమహానాడు నివాళి

ప్రజాశక్తి-పిఠాపురం

సభలో మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో అమరులైన వారికి మాల మహానాడు ఆధ్వర్యాన సోమవారం పలువురు నివాళులర్పించారు. పట్టణంలోని స్థానిక సూర్యారాయ గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన సంస్కరణ సభలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, యడ్ల లక్ష్మీపతి మాట్లాడారు. 28 ఏళ్ల క్రితం ఇదే రోజున మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి.రావు నాయకత్వంలో వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దడాల సత్తిబాబు, దారా వెంకట్రావు, కె.లచ్చుబాబు, ఎం.కృపానందం, కె.కృష్ణ, ఎన్.వీరాస్వామి, బి.సూరిబాబు, డి.సింహాచలం, బి.నాగరాజు, మహేష్, ధర్మరాజు, లోవరాజు, విక్టర్‌పాల్, వీరనాగేశ్వరరావు, చంటిబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా హర్ ఘర్ తిరంగా

ప్రజాశక్తి-కాకినాడ

గాంధీనగర్‌లో మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి, శ్రీఅగస్త్య విద్యాసంస్థల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. 78 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, యెనిమిరెడ్డి మాలకొండయ్య, గోడి వెంకట్ విద్యార్థులకు స్వీట్స్ పంచారు. కూటమి నాయకులు కర్రి సత్యనారాయణ, యార్లగడ్డ రామ్ కూమార్, కుండల సాయికుమార్, ఏడిది కృష్ణ, గరిమెళ్ళ శర్మ, కందాల రవి, శ్రీ అగస్త్య కళాశాల ప్రిన్సిపల్ కెఎస్.బాబు, సిబ్బంది అల్లుమల్లు ఏలియా, డిఎల్‌వి.నరసింహారావు, బి.నారాయణ, వెంకట్రాజు, పిఇటిలు రాశి, వీరమణి పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలో ఒమ్మంగి సహకార సంఘం కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా సత్యంశెట్టి సీతబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వరుపుల రామకృష్ణ, సుంకర సోమరాజు, రామకుర్తి కామేష్, బొల్లు కొండబాబు పాల్గొన్నారు.

పోటీలకు పలువురు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-పిఠాపురం

ఈనెల 9న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన ఆర్చరీ, బాక్సింగ్ అండర్-22 ఏజ్ కేటగిరిలో బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపికలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో సోమవారం నిర్వహించారు. బాక్సింగ్ విభాగంలో వివిధ కేటగిరిలో బి.జైదీప్, సిహెచ్.లోహిత్, వి.వెంకటరమణ, పి.కృష్ణ, తేజ, కె.హరిణి, కె.హర్షిణి, జె.ఐశ్వర్య, సూర్య దీపిక, పి.రత్నం, పి.మహాలక్ష్మి, ఆర్చరీ విభాగం నుండి జెఆర్.ఆదిత్య, జెఆర్.అరుణ్, పి.నాని, జె.ఐశ్వర్య సూర్య దీపిక ఎంపికయ్యారు. వీరందరూ ఈ నెల లో జరగబోయే జోన్ 2 పోటీల్లో కాకినాడ జిల్లా తరపునుండి పాల్గొంటారని కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు.

గంజాయితో నలుగురు యువకుల అరెస్టు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని చెయ్యేరు గ్రామ శివారున గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈగల్ టీం ఇచ్చిన సమాచారంతో దాడి చేసి గంజాయిని సేవిస్తున్న వాసంశెట్టి సోమేశ్వరసాయి పవన్, పలివెల కార్తీక్, ముసలి తేజస్వరూప్, మోకా సంతోష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ ఐ.అవినాష్ తెలిపారు. వారి నుంచి 400 గ్రాముల గంజాయి, 3 సెల్ ఫోన్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

వృద్ధురాలి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈ నెల రెండున అదృశ్యమైన మామిడికుదురుకు చెందిన అడ్డాల సూర్యావతి(63) సోమవారం గోగనమఠంలో ఆమె మృతదేహం లభించిందనినగరం ఎస్‌ఐ చైతన్యకుమార్ తెలిపారు. సూర్యావతి కనిపించడం లేదంటూ ఆమె మనవడు చేపూరి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు.

గ్లాసులు, పళ్లాలు అందజేస్తున్న పెద్దలు

విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి- తాళ్లరేవు

కేశవపురంలోని రత్నవారి పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ పెద్దలు, దాతలు సహకారం అందించారు. పాఠశాల చైర్మన్ రేకాడి మహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు కంచాలు, గ్లాసులు అందజేశారు. సిహెచ్‌సి డైరెక్టర్ రోళ్ళ చక్రవర్తి సమకూర్చిన ఐడెంటీ కార్డులు, టైలను విద్యార్థులకు అందించారు. దాతలకు పాఠశాల హెచ్‌ఎం చెక్కా త్రిమూర్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పినపోతు కామేశ్వరరావు, రత్న గోవిందరాజు, కాలాడి సాంబశివ, కొత్తర ధనుంజయ, రత్నా ధర్మారావు, తాడి నాగేశ్వరరావు, నాయకులు గంజా సూరిబాబు, పి.వీరబాబు, రత్న కామేశ్వరరావు, పి.చినకామేశ్వరరావు, రత్నా సూరిబాబు, కర్రి త్రిమూర్తులు, రత్న రాజశేఖర్, రేకాడి చినమహాలక్ష్మి, కాటాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న మురళీ కృష్ణంరాజు

పేద ప్రజలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నియోజకవర్గంలో పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన వంతు సాయంగా సేవలందించడానికి ఎంఎంఆర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని పొదురుపాకలో సోమవారం ఆయన పర్యటించారు. ట్రస్ట్ తరపున ఆలయ అభివృద్ధికి రూ.పది వేల ఆర్థిక సాయాన్ని మురళీకృష్ణంరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుపల్లి చిన్నోడు, సోముల బాబూరావు, భూలక్ష్మి, కస్తూరి శేషమ్మ, కోలా తాతబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 602 of 2024 in ARBITRATION CASE No.380 of 2020
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ, సర్పవరం బ్రాంచ్ తరపున రికవరీ మేనేజర్ మరియు స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ దుర్గాప్రసాద్ పి.ఎస్.ఆర్. ...డి.హెచ్.ఆర్
మరియు
1. **మేడిశెట్టి భాస్కరరావు,** తండ్రి: లక్ష్మణరావు, వయస్సు 38 సంIIరంIIలు, వ్యాపారం, డోర్ నెం.2-11, పెనుమర్తి, తిమ్మాపురం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా-533005
2. **కుర్రా మల్లేశ్వరరావు,** తండ్రి: సత్యనారాయణ, వయస్సు 42 సంIIరంIIలు, వ్యాపారం, డోర్ నెం.2-72/బి, లంక వారి వీధి, తిమ్మాపురం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా-533005 ...**జె.డి.ఆర్స్**
పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 1వ జె.డి.ఆర్./ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 1వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **19-08-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ, మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.11-08-2025, కాకినాడ. సెల్: 94944 85234

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A. No.5 / 2022 in O.S.No.754/2021
Between:
Karri Venkata Madhusudan Reddy ...Petitioner
and
1) Pepakayala Srinivasa Rao (Plaitiff)
2) Panthula Veera Venkata Rama Lakshmi Kameswari, W/o. Suresh, 43 years, Hosuewife, R/o. D.No.3-89, Gadamvari Street, Chandrampalem Village, Samalkot Mandal, East Godavari District, A.P., Kakinada JCJ (Defendant) ... Respondents
Whereas the **2nd Respondent/ Defendant** is hereby requested to appear before the above referred Hon'ble Court at **10.15** a.m. on **28-08-2025** in I.A. 5/2022 in O.S. 754/2021 to contest the same. If fail to appear, you will be set exparte and the matter will be heard in your absence and proceed further.
Chinnam Saibaba Reddy
Advocate, D.No.3-16C-6, Shanti Nagar
Kakinada Dt.10-08-2025, Kakinada - 533 003, A.P. Cell: 9440178894

దస్తావేజులు పడిపోయినవి
నీలాపు వెంకటేశ్వరరావు గారు దివి.28-05-2011 సంIIతేదీలో డోనెం.20-501యర్రకొండ, ధవళేశ్వరం కు చెందిన దానిని రిజిష్టర్డు దస్తావేజు **నెం.2232/2011లో** సింహాద్రి అనంతలక్ష్మి, సింహాద్రి శివరామ్ గార్ల వద్ద నుండి కొనుగోలు చేసినారు. సదరు నీలాపు వెంకటేశ్వరరావు సదరాస్తిని నాకు రిజిష్టర్డు **గిఫ్ట్ డిడ్‌నెం.4202 of 2025** లో స్వాధీనపర్చినారు. **దివి.07-08-2025సంIIము** తేదీన ఉదయం సుమారు **10.00గంIIలకు** నేను సదరు దస్తావేజులు కలర్ జిరాక్స్ తీయించు నిమిత్తం నా ఇంటి నుండి యర్రకొండ మీదుగా ధవళేశ్వరం జిరాక్స్ షాపుకు వచ్చుచుండగా లింకు దస్తావేజు **2232/2011(SROకడియం)** మార్గమధ్యమంలో పడిపోయినది. ఎంతవెతికినా ఆ దస్తావేజు దొరకలేదు. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన వెంటనే నాకు తెలియచేయండి.
బంగారు రవిచంద్ర
యర్రకొండ, డొనెం.20-501
ధవళేశ్వరం, సెల్.8008446633

సెటిల్ మెంట్ దస్తావేజులు పోయినవి
డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామ కాపురస్తులు సలాది స్వామి నాయుడు గారి కుమార్తు ధన బ్రహ్మాజీ ఈ క్రింది ఉదహరించిన రిజిష్ట్రీ దస్తావేజులు తీసుకొని కొత్తపేట మా ఇంటినుండి బయలుదేరి జిరాక్స్‌లు తీసుకొనే నిమిత్తం ఆస్తికి సంభందించిన **సెటిల్ మెంట్ దస్తావేజు ది.20-08-2007 సంII (నెం.1020/2007) మరియు పూర్వపు సెటిల్‌మెంటు దస్తావేజు ది.31-08-2007 (డా.నెం.1034/2007)** మోటారు సైకిల్ ముందు భాగములో గల కవరులోనేఉంచి స్టేట్ బ్యాంక్ లోనికి వెళ్ళినాను, నేను తిరిగి వచ్చిన తరువాత సదరు దస్తావేజు కనబడి ఉండలేదు. ఆ సంధర్భములో నేను వాకాబు చేయగ సదరు పైన ఉధహరించిన దస్తావేజు కనబడలేదు. కావున ఏవన్నందికి తెలియ జేయునది ఏమనగా, సదరు దస్తావేజులు గూర్చి తెలిసినయెడల నాకు తెలియజేయవలసినదిగా కోరి ప్రార్థిస్తున్నాను.
సలాది ధన బ్రహ్మాజి
సెల్.9177077666

మహారాశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.6 of 2025
Between:-
మోటిపల్లి సత్య కృష్ణ ప్రసాద్ ...పిటిషనర్
మరియు
సుందరనీడి నారాయణ మూర్తి @ బాబులు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు
పై నంబరు కేసులో పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయవలసినదిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల వారు ది.19-08-2025 తేది ఉదయం 10.30 ని॥లకు కోర్టువారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హజరై తెలియ పరచవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా తేది 19-08-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
భూసారపు బ్రహ్మ ఏసుబాబు@ సుభాష్ & అసోసియేట్సు,
అమలాపురం, అమలాపురం
ది.11-08-2025, సెల్.9491707789

మహారాజశ్రీ ప్రిన్స్‌పల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రామచంద్రపురం
IA 618/2024 in O.S.376/2024
Between:-
అములోజు నాగేంద్ర ప్రకాష్ ...పిటిషనర్/వాది
మరియు
శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్, S/o. వెంకటరాజు, వయసు 62సII లు, రిటైర్డ్ SGT,టీచర్, R/o.D.No.12-8-38/1,చల్లావారి వీధి, రామచంద్రపురం, రామచంద్రపురం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. ...రెస్పాండెంట్/ప్రతివాది
ప్రకటన
మీకు పై నెంబరు కేసులో వాది తరపున కోర్ట్ వారి ఆర్డర్ పై ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను, మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు **19-08-2025** తేదిన కోర్టు వారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయరు ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సూరంపూడి గంగాధరం
ఆనాల గంగాభవాని
అడ్వకేట్స్, రామచంద్రపురం
సెల్.8974474956

మహారాజశ్రీ విజయనగరం ప్రధాన జిల్లా జడ్జివారి కోర్టులో
MVOP 399/2024
Between:
Barri Lakshmi and others ....Petitioners
And :
P.Naga Suribabu and others ......Respondents
Notice to
R2) Reddika Pattabhi, S/o Ramanna, D.No. 50-5-5/1, Sattemmathalli Gudi Street, Jagannaik Pur, Kakinada, AP State-535001
పై నెంబరు పిటిషనులో మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై కేసు మీకు నోటీసు నిమిత్తం తే 19-8-2025దీకి వాయిదా వున్నది. పై కేసులో మీకు అభ్యంతరములున్న ఎడల **తే 19-8-2025దీన ఉదయం 10-30 గంIIలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు
J.Bheemasena Rao
J.Vamsi Krishna Mohan
Advocate for Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ నీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రత్తిపాడు
O.S.No.243/2023
Between:-
దోనేపూడి గీత ...ప్లైంటిఫ్
మరియు
కొలిమి మేరి వీర రాజ్ కుమార్ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్
ప్లైంటిఫ్ అయిన దోనేపూడి గీత W/o.రవి రెస్పోండెంట్స్ అయిన 1 కొలిమి మేరి వీర రాజకుమార్ S/o.సత్యనారాయణ 2. కొలిమి జ్యోతిW/o.మేరి వీర రాజ్‌కుమార్. లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడల జిల్లా అను వారి పై **O.S.కేసు నెం.243/2023** గా గౌరవ నియులైన **జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రత్తిపాడులో** కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంట్ కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంట్ హాజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా **13-08-2025వ** తేదిన వేసినారు. **ది.13-08-2025వ** తేదిన రెస్పాండెంట్ స్వయంగా కాని, ప్లీడరు గారు ద్వారా కానీ కోర్ట్‌కి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసు కొనవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయంని యెడల రెస్పాండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్ట్ వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియ ంచేయడమైనది.
(కోర్ట్ వారి ఆర్డర్ పై)
N.V.V.S.S.N.L.DEVI
Advocate
Yeleswaram, Cell.9989359545